Registered No : APTEL/25/A1897

# తీర్పు వాయిద

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.... జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 04-05-2026 సంపుటి : 1 సంచిక :273 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## పశ్చిమ బెంగాల్‌లో గెలుపెవరిది?



పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. 2011 నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ మరోసారి అధికార పగ్గాలు చేపట్టొచ్చని కొన్ని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనా వేశాయి. గత ఎన్నికల్లో 77 స్థానాలతో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించిన భారతీయ జనతా పార్టీ బెంగాల్‌లో అధికారంలోకి వస్తుందని మెజారిటీ సర్వేలు అభిప్రాయపడ్డాయి. ఈసారి ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందని మీరనుకుంటున్నారు?

## మ్యాజిక్ డ్రెయిన్స్‌తో పల్లెల్లో సరికొత్త విప్లవం

**ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి. సింధు**




మ్యాజిక్ డ్రెయిన్స్ తో పల్లెల్లో పారిశుధ్య విప్లవం తెచ్చారు
గ్రామాల్లో మురుగునీటి సమస్యకు
ఇది చక్కటి పరిష్కార మార్గం
సిమెంటు డ్రెయిన్లతో పోలిస్తే 80 శాతం
నిర్మాణ వ్యయం ఆదా

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స్' పథకంపై ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్ మెడలిస్ట్ పి.వి. సింధు ప్రశంసల జల్లు కురిపించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన గ్రామీణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన కోసం పవన్ కళ్యాణ్ విప్లవాత్మక ఆలోచనలను అమలు చేస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు.

## 'మేం సముద్ర దొంగల్లాంటి వాళ్లం'

**చర్చలకైనా, యుద్ధానికైనా సిద్ధమే: ఇరాన్**





## మస్కట్‌లో చిక్కుకున్న మహిళ.. స్వదేశానికి రప్పించేందుకు పవన్ చర్యలు

హైదరాబాద్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు కలిశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న పవన్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లారు. డిప్యూటీ సీఎంను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా పవన్ కల్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

## లైంగిక వేధింపుల కేసులో ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్‌పై వేటు



## ఆలయ నిర్మాణానికి రూ.2.80 లక్షల విరాళం

వెల్దండ మండలం కొట్ర గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయానికి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి రూ. 2.80లక్షల విరాళాన్ని అందజేశారు.



## లక్సెట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలి: ఎమ్మెల్యే



మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు కోరారు. పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు 80 ఫీట్ల రహదారి వెడల్పును తగ్గించేది లేదని తేల్చి చెప్పారు. ఈ నెల 6వ తేదీ వరకు రోడ్డు వెడల్పులకు డెడ్‌లైన్. 7వ తేదీ నుంచి మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో కూల్చివేతలు ప్రారంభిస్తామన్నారు.

## ప్రతి గింజను కేంద్రమే కొనేలా ఒప్పించాలి

**చేతనైతే రైతులకు న్యాయం చేయాలని, రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ మేరకు తుమ్మల శనివారం బండి సంజయ్‌కి లేఖ రాశారు. 'మేం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నాం.**



రాష్ట్రంలోని రైతులు పండించిన వరితో పాటు ఇతర పంటల్లో ప్రతి గింజను కొనేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ను కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారమే రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. కేంద్రం కొనే పంటలలో ఎకరానికి వచ్చే మొత్తం దిగుబడిలో 25% పరిమితి విధిస్తోంది. మిగిలిన పంటను కొనుగోలు చేస్తుంది.

## కక్ష్యలోకి భారత్ 'దృష్టి'.. ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ ఉపగ్రహం



సింగరేణి కాలరీస్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రామగుండం (ఆర్‌జీ) కోల్ మైన్ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ నుండి ప్రాథమిక అనుమతులు లభించాయి. సుమారు 2,194.05 కోట్ల భారీ అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు, సింగరేణి చరిత్రలోనే ఒక విప్లవాత్మక అడుగుగా నిలవనుంది. తీయడమే ప్రధాన లక్ష్యంగా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది.

## సింగరేణి చరిత్రలో మైలురాయి.. రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్.!




- 2,194 కోట్ల మెగా ప్రాజెక్టుకు కేంద్ర గ్రీన్ సిగ్నల్
- ఏడాదికి 210 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం
- 5,500 మందికి ఉపాధి భరోసా.. రీజియన్‌కు 25 ఏళ్ల జీవితం
- పర్యావరణహిత టెక్నాలజీతో మైనింగ్.. ఎన్టీపీసీకి ఇంధన బలం

## అమరావతిపై పసలేని ఆరోపణలు చేస్తున్నారు: ప్రత్తిపాటి



తీర్పు వాయిద
Registered No : APTEL/25/A1897
04-05-2026

# మండల గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్,నెహ్రూ బాబు

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండలం గ్రామాల్లో మే మాసాంతరం వరకు తీవ్రమైన ఎండలు నమోదయ్యే అవకాశం ఉందిని,వాతావరణ శాఖ తెలిపిన ప్రకారం ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉండొచ్చు,అందువల్ల మండల గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మండల తాహసిల్దార్,కూచిపూడి నెహ్రూ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల గ్రామాల్లోని ప్రజలు క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దు,ఎక్కువగా తాగు నీరు, మజ్జిగ, పెరుగు, పండ్ల రసాలు, వంటి ద్రవాలు తీసుకోవాలన్నారు. తల తిరగడం, శ్వాసలో ఇబ్బంది,అస్వస్థత ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని,నివాస గదుల్లో గాలి సరిగా వచ్చేలా తలుపులు,కిటికీలు తెరిచి ఉంచాలని,వాహనాల విషయంలో ఈ జాగ్రత్తలు పాటించాలని,కారులో గ్యాస్ పదార్థాలు,లైటర్లు,కార్బోనేటెడ్



పానీయాలు,సుగంధ ద్రవ్యాలు, బ్యాటరీలు ఉంచవద్దని,కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచాలని,వాహనాల్లో ఇంధనం పూర్తిగా నింపరాదని,సాయంత్రం వేళల్లోనే ఇందనం నింపాలని,వాహనాల టైర్లలో అధిక గాలి నింపవద్దని తెలిపారు.

ఇతర ముఖ్య సూచనలు,గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దని,విద్యుత్ వినియోగాన్ని పరిమితంగా ఉంచాలని,పాములు,తేళ్లు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉంటుంది కనుక ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.అవసరమైన గదుల్లో మాత్రమే ఏ.సి ఉపయోగించాలని (24–25లీజ వద్ద ఉంచడం మంచిది) ప్రజలు ప్రతి 2–3 గంటలకు కొంత సమయం విశ్రాంతి తీసుకోవాలని,తీవ్రమైన ఎండల నుండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,ఈ సమాచారాన్ని మీ కుటుంబ సభ్యులు,స్నేహితులతో పంచుకోవలన్నారు.బయటకు వెళ్లాల్సి వస్తే తలపై టోపీ,తువాలు తప్పనిసరిగా పెట్టుకోవాలని,లైట్ కలర్ బట్టలు వాడాలన్నారు.ఖాళీ కడుపుతో ఎండలోకి వెళ్లవద్దని,చిన్నపిల్లలు,వృద్ధులు,గర్భిణీలు ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలన్నారు.పార్క్ చేసిన కార్లలో పిల్లలు లేదా పెంపుడు జంతువులను వదిలి పెట్టవద్దని,ఓ.ఆర్.ఎస్,ద్రావణం లేదా నిమ్మరసం,ఉప్పు – చక్కెర నీరు తీసుకోవడం మంచిదన్నారు.మద్యపానం,కాఫీ,టీ ఎక్కువగా వాడరాదన్నారు,ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ పెరుగుతుందన్నారు.సన్ స్ట్రోక్ లక్షణాలు (తలనొప్పి,చెమటలు ఆగిపోవడం,వాంతులు,అధిక జ్వరం) అనిపిస్తే వెంటనే నీడలోకి తీసుకెళ్లి చల్లని నీరు తాగి,డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.పని చేసే వారు (లేబర్,ఫీల్డ్ స్టాఫ్) మధ్య మధ్యలో విరామాలు తీసుకోవాలన్నారు.ఈ సూచనలు సలహాలు ప్రతి ఒక్కరూ పాటించాలని తహసిల్దార్,నెహ్రూ బాబు కోరారు.

# కాట్రావులపల్లికి స్వచ్ఛ జలసిరి

**– బావవరం పంపింగ్ స్కీం ద్వారా ఫిల్టర్ వాటర్**

**– 2.5 లక్షల లీటర్ల సంపుకు శంకుస్థాపన**





జగ్గంపేట నియోజకవర్గంలో త్రాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ సమకూర్చిన నిధులతో, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ చొరవతో కాట్రావులపల్లి గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. అని గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం కాట్రావులపల్లి గ్రామ పెద్దలతో కలిసి బావవరం పంపింగ్ స్కీం ద్వారా సీతానగరం నుండి కాట్రావులపల్లి గ్రామం వరకు ఫిల్టర్ నీటిని అందించే బృహత్తర పథకంలో భాగంగా, కాట్రావులపల్లి గ్రామంలో 2,50,000 లీటర్ల సామర్థ్యం గల నీటి సంపు నిర్మాణానికి శంకుస్థాపన అత్యంత వైభవంగా జరిగింది. ఈ సంపు ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు అందుతుందని తద్వారా ప్రజలు అనారోగ్యా బారిన పడకుండా ఉంటారని నాగేశ్వరావు అన్నారు. “గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. కాట్రావులపల్లి ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ఎమ్మెల్యే నెహ్రూ ఆదేశాలతో వేగంగా పూర్తి చేస్తాం” అని ముసిరెడ్డి నాగేశ్వరావు అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు గారు, సుంకర సీతారామయ్య, కంటే రామారావు, చిన్నాల తాతబ్బాయి, బిక్కిన బాబి, రాయుడు శ్రీను, రాయుడు శివప్రసాద్, నేతి వెంకటరాయుడు, పప్పు గణేష్, మొండి వరాలబాబు, మింగి చంద్రరావు, పోలినాటి ధర్మానందకుమారిశాస్త్రి, గుండుబిల్లి సుజాత, ధమర్సింగ్ మధు, కాకరపల్లి కామేశ్వరావు, సుంకర శ్రీను, లంక సత్తిరాజు, కానేటి ప్రసాద్, జ్యోతుల రామకృష్ణ, షేక్ మొగలవలి తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

5

# ప్రతిభ చూపిన 22 మంది విద్యార్థులకు 2లక్షల రూపాయల నగదు బహుమతులు అందజేత

**– లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో మాక్ టెస్ట్ ఫర**

**– ఏపి ఈ.ఏ.పి.సెట్ ఆస్పిరంట్స్(ఎమ్.టి.ఈ.ఏ –2026) విజయవంతం**



ప్రతిభ చూపిన 22 మంది విద్యార్థులకు 2లక్షల రూపాయల నగదు బహుమతుల అందజేత స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 25-04-2026, 26-04-2026 మరియు ఈ రోజు 03-05-2026 మాక్ టెస్ట్ ఫర్ ఏ పి ఈ.ఏ.పి.సెట్ ఆస్పిరంట్స్ (ఎమ్.టి.ఈ.ఏ –2026) జరిగింది. విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించబోయే ఏ.పి.ఈ.ఏ.పి.సెట్ ప్రవేశ పరీక్ష ఎలా వ్రాయాలో మరియు ఎంతవరకు సన్నద్ధత పొందారో తెలుసుకొనుటకు ఈ మాక్ టెస్ట్ ఉపయోగపడుతుందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఛ మాక్ టెస్ట్ కన్వీనర్ డా. బి. రమేష్ రెడ్డి మరియు డాక్టర్ డి. వీరయ్య తెలియజేసారు. విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరకాల సర్టిఫికేషన్స్ అంటే ఎన్ బి ఏ, నాక్, ఎన్ ఐ ఆర్ ఎఫ్ ఉండి మంచి కళాశాల వాతావరణం, మౌలిక సదుపాయాలు అన్ని ఉన్న కళాశాలల్లో ప్రవేశం పొందాలని అందుకు ఈ మాక్ టెస్ట్ లో దొర్లిన తప్పులను సరిదిద్దుకొని ఏ పి ఈ.ఏ.పి.సెట్ లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రెసిడెంట్ జి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్లేస్ మెంట్స్ తో పాటు ప్రతి ఇంజనీరింగ్ విభాగం లో మంచి బోధనా సిబ్బంది ఉంది లేనిది చూసుకొని మంచి కళాశాల ఎన్నుకొని ప్రవేశం పొందాలని విద్యార్థులను, తల్లిదండ్రులను కోరారు. నిన్న ఈ రోజు మొత్తం 1000మంది కి పైగా వివిధ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 22 మంది విద్యార్థిని విద్యార్థులకు 2 లక్షల రూపాయల నగదు బహుమతులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీ జి. శ్రీనివాస రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు అందజేశారు. మొదటి బహుమతి 30 వేల రూపాయల నగదు బహుమతి ని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాల నందిగామ విద్యార్థి వేములపల్లి హేమంత్ సాయి, రెండో బహుమతి 20వేల రూపాయల నగదు బహుమతి ని గుడిపర్తి చైతన్య చైతన్య ఏసీ క్యాంపస్ నందిగామ విద్యార్థులు అందుకొన్నారు. మరో పది మంది 10వేల రూపాయల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. 10 కళాశాలలకు ఉత్తమ ప్రతిభ చూపిన ఒక్కో విద్యార్థి కి 5వేల చొప్పున 50 వేల రూపాయలను అందజేశారు. తిరువూరు, కంచికచర్ల, విస్సన్నపేట, నూజివీడు, హనుమాన్ జంక్షన్, గన్నవరం, విజయవాడ ప్రాంతాల నుండి వివిధ ఇంటర్మీడియట్ కళాశాలల, ఏ పి ఈ.ఏ.పి.సెట్ కు శిక్షణ ఇస్తున్న కోచింగ్ సెంటర్స్ వారు మరియు అకాడమీ ల విద్యార్థులు ఈ మాక్ టెస్ట్ రాయడానికి విచ్చేసారు. కళాశాలల ప్రిన్సిపల్స్ కు మెమెంటోలతో సత్కరించారు. కళాశాల యాజమాన్యం బస్ సౌకర్యంతో పాటు విద్యార్థులకు వారితో పాటు వచ్చిన తల్లిదండ్రులకు భోజనం ఏర్పాట్లు చేశారు. మాక్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల యాజమాన్యం ను విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# పాంచాళవరంలో ఘనంగా గ్రామ దేవత పల్లాలమ్మ తల్లి 31 వ వార్షికోత్సవం



బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధిలోని పాంచాళవరం గ్రామంలో ఆదివారం గ్రామ దేవత పల్లాలమ్మ తల్లి తిరుణాల ఉత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం తెల్లవారుజాము నుండి గ్రామస్తులు,పరిసర ప్రాంతాల నుండి భక్తులు గ్రామ దేవత పల్లాలమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకొని కనక తప్పెట్లతో, గొర్రెపోతులతో ప్రత్యక్షణలు చేసి, పూజాది కార్యక్రమాలు నిర్వహించి టెంకాయలు కొట్టి,పొంగలితో మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు,శనివారం రాత్రి ఆలయం వద్ద విద్యుత్ ప్రభ ఆవిష్కరించి,డిజె సౌండ్ లతో గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.గ్రామానికి చెందిన శ్రీ రామా యూత్ సభ్యులు, గ్రామస్తులు,దాతల సహాయ సహకారాలతో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. పరిసర గ్రామాల నుండి ఆలయం వద్దకు విచ్చేయు భక్తులకు, గ్రామస్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీ రామా యూత్ సభ్యులు సహాయ సహకారాలు అందించారు. ఆదివారం రాత్రి ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# అమృతలూరు హైస్కూల్ ఫలితాలపై ప్రచార పోస్టర్లు ఆవిష్కరణ



బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం మండల కేంద్రం అమృతలూరు పీఎం శ్రీ అమృతలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ లో ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలోనూ, ఇంటర్మీడియట్లోనూ అద్భుత ఫలితాలు సాధించారు.ఈ ఫలితాలపై హైస్కూలు ఉపాధ్యాయ బృందం,విద్యా కమిటీ రూపొందించిన ప్రచార పోస్టర్లను,ఫ్లెక్సీలను ఆదివారం ప్రధానోపాధ్యాయుడు కే.నిరీక్షణ రావు,విద్యా కమిటీ చైర్మన్, ఆరేమండ వినయ్ బాబు, ఉపాధ్యాయులు,మాజేటి వెంకటేశ్వరరావు,ఎం.గిరిధర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,నిరీక్షణ రావు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని పదవ తరగతిలో తమ విద్యార్థి అమర్తలూరి రాజీవ్ దక్కించుకున్నాడని అదేవిధంగా 500 కు పైగా మార్కులను పదిమంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంటర్మీడియట్ లో కూడా ఎంపీసీ,బైపీసీలో అత్యధిక మార్కులు సాధించారని తమ విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో బోధన వసతి సౌకర్యాలు గుర్తించి తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో లక్షలు ఖర్చు చేస్తూ అనవసరంగా డబ్బు వృధా చేసుకుంటున్నారని ఇకనైనా ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి లక్షల రూపాయలు ఆదా చేసుకోవాలని కోరారు.

# పీజీఆర్ఎస్ సమయంలో మార్పులు జిల్లా కలెక్టర్ పి. రాజబాబు



ఒంగోలు కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం.పీజీఆర్ఎస్ సమయంలో మార్పులు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలం ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఈనెల 4వ తేదీ( సోమవారం) న కలెక్టరేట్లో జరగబోవు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ప్రజలు మార్పును గమనించాలని కోరారు. ప్రజలు నిర్దేశించిన సమయానికి కార్యక్రమానికి చేరుకొని వారి వారి సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు అందజేయాలని సూచించారు.

తీర్పు వాయిద
Registered No : APTEL/25/A1897
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.... జాతీయ తెలుగు దిన పత్రిక
04-05-2026

# పెద్దపేటలో ఆధ్యాత్మిక వైభవం.. శ్రీరామ మందిర పునర్నిర్మాణానికి రఘురామ దంపతుల శంకుస్థాపన







ఆకివీడు గ్రామంలోపెద్దపేటలో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం అత్యంత వైభవంగా అంకురార్పణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు గారు తన ధర్మపత్నితో కలిసిఈ పవిత్ర కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు.

**ముహూర్త బలంతో శంకుస్థాపన:**

సరిగ్గా ఉదయం 7:14 నిమిషాలకు నిర్ణయించిన శుభ ముహూర్తంలో రఘురామకృష్ణంరాజు దంపతులు భూమి పూజ చేసి, పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది.

**రఘురామకృష్ణంరాజు**

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్ని అడ్డంకులు ఎదురైనా స్వామివారి ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం ఎవరితరం కాదని స్పష్టం చేశారు. సుమారు 8 శతాబ్దాల పాటు చెక్కుచెదరకుండా ఉండేలా, అత్యంత పటిష్టమైన కృష్ణ శిలలతో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా, ఆధ్యాత్మిక సౌరభం వెల్లివిరిసేలా ఈ మందిరం రూపుదిద్దుకుంటుందని తెలిపారు.

**కిక్కిరిసిన భక్తజనం:**

ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు ఆకివీడు మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది మంది రామ భక్తులు తరలివచ్చారు. "జై శ్రీ రామ్" నినాదాలతో పెద్దపేట గ్రామం మారుమోగింది. ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మరియు భక్తులకు నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామభక్తులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఎడిటర్ వెంకటరమణ

.

# వీరాంజనేయ స్వామి ఆలయానికి ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి రూ.1,00,116 బుజ్జి విరాళం



కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ప్రారంభానికి సిద్ధమవుతున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయానికి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) విరాళం అందించారు.ఆలయ నిర్మాణం,అభివృద్ధి కోసం రూ.1,00,116ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గొల్లపల్లి చిన్నా,సుంకర సత్యనారాయణ కూడా పాల్గొన్నారు.ఆలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లు కొనసాగుతున్నాయని,భక్తుల సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# నాడు ఎంతో ప్రసిద్ధి...

**– నేడు పూజకు నోచుకోని వైనం.**
**– రాకుంటపల్లి గ్రామంలోని సర్వసిద్ధి ఆంజనేయస్వామి దేవాలయం దుస్థితి**
**– దాతల సహకరించి ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని వినతి**

తనకల్లు మండలం రాకుంట పల్లి గ్రామంలోని సర్వసిద్ధి ఆంజనేయస్వామి దేవాలయం ప్రస్తుతం పూజకు నిత్య పూజకు నోచుకోకుండా దీనావస్థలో ఉంది. వివరాల్లోకి వెళితే రామాపురం పేరుతో పిలువబడిన రాకుంటపల్లి మన గ్రామ దేవత నాలుగు శతాబ్దముల చరిత్ర గలిగిన శ్రీ సర్వసిద్ధి ఆంజనేయ స్వామి తోటపల్లె వంశజ్నులైన మా పితృదేవతలు తోటపల్లె శ్రీనివాస్చార్యులకు స్వప్నములో కనబడి తన ఉనికిని కళ్ళిపల్లి గ్రామంలో ఉన్నట్టు తెలిపి ఆ శిలా మూర్తిని మన మన ఊరికి తీసుకొని వచ్చి వ్యాసరాజ మఠం యతులు శ్రీ లక్ష్మి వల్లభ తీర్థ వారిచే సుమారు 400 సంవత్సరముల క్రితం ప్రతిష్ట కావింపబడినది. ఇక దేవస్థానములో పూజలు నవగ్రహ



ప్రతిష్ట మిగతా అభివృద్ధి కార్యక్రమములు మీకందరికీ తెలిసినదే. ప్రస్తుతము మనందరూ గోపురం నిర్మాణం జరగవలెనని నిర్ణయించుకొన్నాము. కావున మీరందరూ యధాశక్తి దేవుడు మీకు ఇచ్చిన దానిలో కొద్దో గొప్పో విరాళములు ఇచ్చి, పరిసర గ్రామములకు గ్రూపులుగా వెళ్లి విరాళములు సేకరించాలని ప్రార్థిస్తున్నాను. ఇది మీ గ్రామము క్షేమము సస్య శ్యామల పంటలతో తూగి అభివృద్ధి చెంది సుఖశాంతులతో జీవనము గడప వలెను సదుద్దేశముతో ఈ కార్యము చేపట్టడం అయినది. ఆ గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు గానీ, వ్యాపారవేత్తలు గాని ముందుకు వచ్చి రాకుంటపల్లి లోని శ్రీ సర్వసిద్ధి ఆంజనేయస్వామి దేవాలయశిలో నిత్య పూజలు జరగడానికి సహాయాన్ని అందించాలని కోరుతున్నారు.

# నేడు జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

**– ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+=వా) కార్యక్రమాన్ని ఈ సోమవారం కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును. జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అల్పాహారం, భోజనం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.


# కదిరి ప్రభుత్వ మైనారిటీ ఫంక్షన్ హాల్‌ను వెంటనే పునరుద్ధరించాలి

**– మైనారిటీ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు షాకీర్ ఖాన్ విజ్ఞప్తి**

కదిరి పట్టణంలోని ముస్లిం మైనారిటీలకు అందుబాటులో ఉన్న ఏకైక ప్రభుత్వ ఫంక్షన్ హాల్ గత 18 నెలలుగా మూతపడి ఉండటం పట్ల మైనారిటీ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు షాకీర్ ఖాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా షాకీర్ ఖాన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఈ సమస్యపై స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**పేదలకు భారంగా మారిన ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్:**

మరమ్మతుల పేరుతో ప్రభుత్వ ఫంక్షన్ హాల్‌ను



మూసివేయడంతో, నిరుపేద ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది.అదనపు ఆర్థిక భారం ఒక్కో శుభకార్యానికి అదనంగా 40 నుండి 50 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, ఇది పేద కుటుంబాలకు పెను భారంగా మారిందని ఆయన పేర్కొన్నారు. సుమారు 90 వేల మంది ముస్లిం మైనారిటీ ఓటర్లు ఉన్న కదిరి వంటి నియోజకవర్గంలో ఉన్న ఒక్కగానొక్క ప్రభుత్వ షాదీమహాల్ ఏడాదిన్నరగా నిరుపయోగంగా ఉండటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చొరవ తీసుకుని పెండింగ్‌లో ఉన్న మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలి. నిరుపేదల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ ఫంక్షన్ హాల్‌ను త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మైనారిటీ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు" షాకీర్ ఖాన్ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను కోరారు.

# మైలవరం లో ప్రభుత్వ పారశాలకు ప్రతిభ పురస్కారం







మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన గోసిపాత నాగరాజు రమ్య, కుమార్తె నిత్య సాత్విక, మైలవరం బాలికల ఉన్నత పారశాలలో చదువుతు 600/591 మార్కులు సాధిచి 10 వ తరగతి పరీక్ష ఫలితాలో మండలం స్థాయిలో 1 వ ర్యాంక్ , జిల్లాలో 3వ ర్యాంక్ సాధిచినందుకుగాను వెల్వడం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల రాంభూపాల్ రెడ్డి, నిత్య సాత్వికకు ప్రోత్సాహం క్రింద 10,000/ రూపాయలు నాయకులు ద్వారా అందచేశారు.అనంతరం నిత్య సాత్విక కు వెల్వడం వైస్సార్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి ధర్మ రాజు, వైస్ ఎంపీపీ రత్న బాబు ఎంపీటీసీ ఉదయ్ భాస్కర్ రెడ్డి , నాయకులు,శీలం బ్రహ్మారెడ్డి పాలగిరి బాలకృష్ణారెడ్డి , శీలం కృష్ణ రెడ్డి దుంపా కృష్ణ రెడ్డి. డాక్టర్ కోటేష్ పొన్నూరు ఫిలిప్పీ, నిత్య సాత్విక కి, సన్మానం చేసి అభినందనలు తెలియచేసారు.


# కృష్ణునిపాలెంలో ఘోర రోడ్డు ప్రమాదం...

తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణుని పాలెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.రంప చోడవరం గోకవరం నేషనల్ హైవే 516 జు రోడ్ పై ఈ రోడ్డు రోడ్డు ప్రమాద చోటుచేసుకుంది.రంపచోడవరం నుండి గోకవరం వెళ్లే మార్గంలో ప్రమాదం క్షత గాత్రుడు సీతా నగరం మండలం ముగ్గళ్ళ గ్రామానికి చెందిన సుబ్రమణ్యంగా గుర్తింపు.బైక్ పై వస్తుండగా ప్రమాదానికి గురైనాడు

సుబ్రమణ్యంనకు తీవ్ర గాయాలు...ప్రమాదంలో ముక్కు దగ్గర నుండి కన్ను వరకు లోతుగా భారీ గాయం... తలకు గాయాలు తగిలి తల వెనుక చర్మం తెగి పైకి లేచిపోవడం జరిగింది అత్యవసర వైద్యం నిమిత్తం 108 సిబ్బంది రాజమహేంద్రవరం సాయి ఆస్పత్రి కి తరలించడం జరిగింది.



# నేనే కీలకం కానక్కర్లేదు - రుక్మిణీ వసంత్



ప్రతిసారి తను పోషించే పాత్ర.. కథను ముందుకు నడిపించేదిగా ఉండాల్సిన అవసరం లేదని అంటోంది అందాల తార రుక్మిణీ వసంత్. అందం, అభినయంతో పాటు వైవిధ్యమైన కథలతో కుర్రకారుని కట్టిపడేస్తున్న భామ ఈమె. గతేడాది 'కాంతార: చాప్టర్ 1' లాంటి మంచి హిట్‌ను తన ఖాతాలో వేసుకొని ఈ ఏడాది మరిన్ని అదిరిపోయే కథలతో తెరపై మెరవడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుతం 'టాక్సిక్'తో బిజీగా ఉన్న ఈ నాయిక.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన సినీ ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "నేను సినిమాల్ని కేవలం ఒక్క అంశంపైనే ఆధారపడి ఎంపిక చేసుకోను. ఎన్నో విషయాల్ని పరిగణనలోకి తీసుకొని.. సమగ్రమైన నిర్ణయం తీసుకుంటాను. ఇందులో మొదటి అంశం కథ. అంటే మనం చెప్పబోయే కథ ప్రేక్షకులకు మరో ప్రపంచాన్ని పరిచయం చేసేలా ఉండాలి. నేను ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే మరో అంశం నేను పోషించే పాత్ర.. అది ప్రయాణించే తీరు. అలాగని కథనానికి సంబంధించిన ప్రతి సందర్భంలోనూ నేను నటించే పాత్రనే కీలకంగా ఉండాలనే నియమాలు లేవు. కానీ ఆ పాత్రలో నటించాకా నాకు మరో మంచి అవకాశం రావాలి".

అప్పుడే నిరూపించుకునే అవకాశం

"కాంతార 2'లో నటించడానికి ముఖ్య కారణం.. ఆ సినిమా ప్రపంచమే ప్రధాన ఆకర్షణగా కనిపించింది. మొదటి భాగం సాధించిన విజయాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్నాను. దీంతో పాటు ఈ సినిమాను దేశవ్యాప్తంగానే కాకుండా



ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు అద్భుతంగా ఆదరించారు. కరవల్లి ప్రాంతానికి చెందిన ఆ ఆకర్షణీయమైన, వినూత్నమైన సంస్కృతి గురించి తెలుసుకుంటున్నప్పుడు ప్రజలు ఎంతగానో మంత్రముగ్ధులయ్యారు. ఆ ప్రపంచంలో, ఆ పౌరాణిక సృష్టిలో భాగం కావడం నా అదృష్టం. మరోవైపు ఇలాంటి సాంస్కృతిక మూలాలున్న ప్రాజెక్టులలో నటిస్తే మనమేంటో నిరూపించుకునే అవకాశం వస్తుంది".

### మొదట్లో కొంచెం భయమే

"అగ్రతారలతో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆరంభ క్షణాలు కాస్త ఉక్కిరిబిక్కిరి చేసేలా ఉంటాయి. భయంగానూ ఉంటుంది. నేను 'టాక్సిక్' కోసం యశ్‌ను మొదటిసారి కలినప్పుడు ఆయన చేసిన అద్భుతమైన సినిమాలు, కృషి తాలూకూ గొప్ప వారసత్వాన్ని మనసులో మోసుకుంటూనే ఆ గదిలోకి అడుగుపెట్టాను. ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను కాబట్టి.. వాటన్నింటి గురించి నాకు పూర్తి అవగాహన ఉంది. కానీ అలాంటి తారలు వారు సృష్టించిన రికార్డులు, గౌరవాల్ని మనసులో పెట్టుకోకుండా ప్రతి సినిమాకు కొత్తగా, సహాయ నటులకు స్ఫూర్తిగా ఉండేలా పనిచేస్తారు. అలాగే వారితో పనిచేయడం ద్వారా ఎంతో విలువైన విషయాలను నేర్చుకునే అవకాశం లభిస్తుంది. పెద్ద తారలతో పనిచేయడంలో ఉన్న ప్రత్యేకత అదే. వారు తమ వృత్తిలో ఎంత బాధ్యతగా ఉంటున్నారో గమనించే అవకాశం వస్తుంది".

### అది నా అదృష్టం

"చిత్రపరిశ్రమకు వచ్చిన తక్కువ రోజుల్లోనే అగ్రతారలతో కలిసి పనిచేసే అవకాశం రావడం ఉత్సాహంగా అనిపిస్తుంది. ముఖ్యంగా ఇతరులకు అవకాశాలు కల్పించే వ్యక్తులతో వర్క్ చేయడం నా అదృష్టం. నేను కలిసి పనిచేసే ప్రతి హీరో ఏదో ఒక విషయంలో తమదైన ప్రత్యేకతను కలిగి ఉంటారని నాకు తెలుసు. వారు మీ ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం ఇస్తారు. 'కాంతార 2' సెట్‌లో రిషబ్ శెట్టి చాలా ప్రోత్సాహకరంగా ఉండేవారు".

### ఆస్కార్ అవార్డుల్లో సరికొత్త నిబంధనలు

## టాలెంట్‌ను ప్రోత్సహించే విధంగా మార్పులు




ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డుల 99వ ఎడిషన్ కోసం అకాడమీ సరికొత్త నిబంధనలను తీసుకువచ్చింది. 2027 ఆస్కార్ అవార్డులకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ యాక్టింగ్, అంతర్జాతీయ సినిమాలు, సాంకేతిక విభాగాల్లో కీలక మార్పులు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒకే నటుడు ఒకే జాబితాలో రెండు వేరువేరు సినిమాలకు నామినేట్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకూ నటీనటులు ఒక విభాగంలో ఒక సినిమాకు మాత్రమే నామినేట్ అయ్యే అవకాశం ఉండేది. దీనివల్ల టాలెంట్ ఉన్న నటులు ఒకే ఏడాది ఎన్ని చిత్రాల్లో గొప్ప ప్రదర్శనలు ఇచ్చినా, ఏదో ఒకదానితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఇకపై ఈ నిబంధనను తొలగించి ఎన్ని సినిమాలకు అయినా నామినేట్ చేసుకునే అవకాశాన్ని అకాడమీ కల్పించింది. అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో కూడా అకాడమీ కీలక మార్పులు చేసింది. ఒక దేశం నుంచి ఇప్పుడు ఒకటి కంటే ఎక్కువ సినిమాలు నామినేషన్లకు అర్హత సాధించొచ్చు. అలాగే, కేన్స్ లాంటి ప్రముఖ అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో అగ్ర పురస్కారాలు అందుకున్న సినిమాలు నేరుగా ఆస్కార్ బరిలో పోటీపడే అవకాశాన్ని కూడా అకాడమీ కల్పించింది. మరోవైపు అంతర్జాతీయ సినిమా కేటగిరీలో ట్రోఫీపై దేశం పేరుతో పాటు దర్శకుడి పేరును కూడా ముద్రించనున్నారు. సినిమా రంగంలో పెరుగుతున్న కృత్రిమ మేధ వినియోగంపై అకాడమీ కఠిన నిర్ణయం తీసుకుంది. రైటింగ్ (స్క్రీన్‌ప్లే) విభాగంలో రచయితలు రాసిన కథలను మాత్రమే పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపింది. ఏఐ సహాయంతో రాసిన వాటిని అనుమతించబోమని వెల్లడించింది. యాక్టింగ్‌లో కూడా కృత్రిమ మేధతో సృష్టించిన సీన్స్, మార్పులు చేసిన ప్రదర్శనలను అంగీకరించబోమని స్పష్టం చేసింది (ఒఇజీటఃపా ఃజీనిబ ంఎ). నటీనటులు నేరుగా చేసిన ప్రదర్శనలకే అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈ నిబంధనలు అమలుకానున్నాయి. 99వ ఆస్కార్ అవార్డుల వేడుక మార్చి 14న లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరగనుంది.

# 94 ఏళ్ల వయలుసు సింగీతం మెగాఫోన్

## సింగ్ గీతం మూవీతో మళ్లీ సత్తా చాటేందుకు రెడీ

భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898 ' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.



### సోషల్ మీడియా వివాదం

# అవమానాలు నాకేం కొత్త కాదు.. నా పోరాటం ఆపను: రష్మీ

**జంతువుల హింసపై గళం విప్పిన యాంకర్‌కు ట్రోల్స్.. స్ట్రాంగ్ కౌంటర్**

ఇంటర్నెట్ డెస్క్

తాను ఏ మతానికి, ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకం కాదని.. జంతువులపై జరుగుతున్న క్రూరత్వానికి వ్యతిరేకంగా మాట్లాదఉ్తున్నానని ప్రముఖ యాంకర్ రష్మీ గౌతమ్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న ట్రోల్స్. విమర్శలకు ఎక్స్ వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

వైకాపా నేత ప్రదీప్ చిం చేసన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ.. విమర్శలు ఎదుర్కోవడం తనకు కొత్తేమీ కాదని, గతంలోనూ అనేక సందర్భాల్లో తాను వేధింపులను గురయ్యానని తెలిపారు.

### నన్ను తిట్టడం కొత్త కాదు

"ఇదాంటి అవమానాలు వినడం నాకు మొదటసారి కాదు. నా పోషల్ మీడియా ఫ్రొఫైల్ మొత్తం గనుని స్తే.. పండుగల సమయాలో జరిగే జంతుబలిపై కూడా నేను నా గళాన్ని వినిపిస్తూనే ఉస్నాను. అప్పుడు కూడా నన్ను తిట్టారు.

- చివరికి గణపతికి గజమాల వేసే క్రమంలో అంకుశంతో ఏనుగు చద్వాన్ని చీలుస్తుఃంటే దానిపై ప్రశ్నంచినందుకు నన్ను దేశద్రోహి అని పిలిచారు.
- జంతువులపై జరిగే హింస విషయంలో ప్రజలు ఒక అంశాన్ని మరోదానితో పోలుస్తూ కాలక్షేపం చేస్తున్నాదే తప్పు. పరిష్కారం గురించి ఆలోచించడం లేదు.

### జంతు హింసపై నా గళం ఆగదు

జంతువులపై జరుగుతున్న హింపై నేను ఎన్నోసార్లు మాట్లాడాను. భవిష్యత్తులోనూ నా గళాన్ని వినిపిస్తూనే ఉంటాను. సమస్య ఏంటంటే.. ఒక విషయం గురించి మాట్లాడితే ప్రజలు మరోక విషయాన్ని ముందుకు తీస్తారు. కేవలం పోలికలు చూదుదిడం వల్లి తప్ప ఈ హింసను అపడానికి ఎవరూ ముందుకురావడం లేదు.

### జంతు సంక్షేమం కోసం పని చేసే వారికే మద్దతు

నేను ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. ఏ పార్టీ అయితే జంతు సంక్షేమం కోసం కృషి చేస్తుందో.. నేను ఆ పార్టీకి బహిరంగంగా మద్దతు ఇస్తాను.



"సమస్యను పరిష్కరించే దిశగా కాకుండా పోలికలతో కాలక్షేపం చేస్తున్నారు. జంతువులపై హింసను ఆపే ఆలోచన రావాలి.

### అసలేం జరిగిందంటే..



వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి ఇంధన ధరల పెరుగుదలకు నిరసనఃగా ఇచీవల ర్యాలీ చేశారు. ఆటోను ఎడ్ల బండిపై పెట్టి ర్యాలీ చేయడంపై రష్మీ స్పందిస్తూ..

- రాజకీయ నిరసనల కోసం జంతువులను హింనించడం సరియాదన్నారు.
- కేవలం ప్రచారం కోసం జంతువులపై క్రూరత్యం చూపడం సేయమైన చర్య అని వెల్వోన్నాదు.

దీంతో ఆమెపై సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి. వైకాపా నేత ప్రదీప్ చింత సహా పలువురు నేతలు ఆమెపై విమర్శలు గుప్పించారు.

### హైలైట్స్

- జంతు హింసపై రష్మీ గళం
- సోషల్ మీడియాలో తీవ్ర ట్రోలింగ్
- రాజకీయ నిరసనల్లో జంతువుల వినియోగంపై విమర్శ
- "నా పోరాటం ఆగదు" అని స్పష్టం

"జంతువులు కూడా మనలాగే జీవులు. వాళ్లకు నొప్పి ఉంటుంది, బాధ ఉంటుంది. వాళ్లకు గౌరవంతో జీవించే హక్కు ఉంది." – రష్మీ గౌతమ్

***THIRPU VAYIDHA Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.